
వేదికపై కలెక్టర్, ఎస్పీ, జేసీ

జన గణ మన


పతాకావిష్కరణ అనంతరం
జెండా వందనం చేస్తున్న కలెక్టర్, ఎస్పీ

జిల్లా వ్యాప్తంగా జాతీయ పతాకం రెపరెపలాడింది. శుక్రవారం 75వ గణతంత్ర వేడుకలు అన్ని చోట్లా ఘనంగా జరిగాయి. అడుగడుగునా జాతీయ భావం ఉప్పొంగింది. నంద్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సాయుధ దళాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. వివిధ శాఖల అధికారులు తమ కార్యాలయాల వద్ద త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యా సంస్థల్లోనూ, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లోనూ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి.

- అంబరాన్నంటిన గణతంత్ర సంబరాలు
- ఆర్ట్స్ కళాశాల మైదానంలో పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్
- ఆకట్టుకున్న శకటాలు, స్టాల్స్
- దేశ భక్తిని పెంపొందించేలా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు


స్టాల్స్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్





సమగ్రాభివృద్ధికి కృషి

కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్



నంద్యాల (నూనెపల్లె)/ నంద్యాల క్రైం/ నంద్యాల రూరల్, జనవరి 26: జిల్లా సమగ్రాభివృద్ధికి కలసి పని చేద్దామని కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలానీ సమూన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో 75వ భారత గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎస్పీ రఘువీర్‌రెడ్డితో కలిసి మైదానాన్ని పరిశీలించి సాయుధ దళాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. వివిధ ప్లటూన్లు మార్చ్‌ఫస్ట్ నిర్వహించారు. జిల్లాలోని స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై కలెక్టర్ సందేశమిచ్చారు. నంద్యాల జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు ప్రతి ఒక్కరి సహకారం తప్పనిసరిగా ఉండాలన్నారు. చిన్నారులను దేశ భక్తులుగా మార్చగలిగితే దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్ళవచ్చన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఈ బాధ్యత ఉందన్నారు. 'దేశం నాకేమిచ్చింది అని కాకుండా దేశం కోసం నేనేం చేస్తున్నాను...' అని యువత ఆలోచించాలని చెప్పారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా, ఎమ్మెల్యేలు శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి, శిల్పా చక్రపాణిరెడ్డి, ఆర్థర్, మార్క్‌ఫెడ్ ఛైర్మన్ పీపీ నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



అలరించిన నృత్యాలు

గణతంత్ర వేడుకల్లో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు దేశ భక్తిని పెంపొందించాయి. ఈ పోటీల్లో మొదటి స్థానంలో నంద్యాలలోని శాంతినికేతన్ విద్యాసంస్థలు, ద్వితీయ స్థానంలో నెరవాడ మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ సంక్షేమ బాలికల పాఠశాల, మూడో స్థానంలో నంద్యాలలో గుడ్‌షెపర్డ్ పాఠశాల నిలిచి కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందుకున్నారు.

ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణలు




గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న కలెక్టర్, ఎస్పీ


గణతంత్ర వేడుకల్లో సాంస్కృతిక ప్రదర్శన


స్వాతంత్ర్య సమర యోధులను సన్మానిస్తున్న దృశ్యం


అగ్నిమాపక సిబ్బంది ప్రదర్శన

ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన

గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖలు ప్రదర్శించిన శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. దిశ, డీఆర్‌డీఏ, డ్వామా, ఎస్సీ కార్పొరేషన్, హౌసింగ్, వ్యవసాయం, స్త్రీ సంక్షేమ శాఖ, గ్రామీణ నీటి సరఫరా, పర్యాటక శాఖ, వైద్య, ఆరోగ్య శాఖ, ఉద్యాన, సూక్ష్మ సేద్యం, సివిల్ సప్లయ్స్, అగ్నిమాపక శాఖ శకటాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ ప్రదర్శనలో మొదటి స్థానంలో విద్యాశాఖ, రెండో స్థానంలో ఉద్యాన, టూరిజం, మూడో స్థానంలో ఆర్టీఓ, అగ్రికల్చరల్ శాఖలకు చెందిన శకటాలు నిలిచాయి. అగ్నిమాపక శాఖ చేపట్టిన ప్రదర్శన ఆకట్టుకుంది.

ఆకట్టుకున్న పర్యాటక శాఖ శకటం



శ్రీశైలంలో గణతంత్ర వేడుకలు


మహాత్మా గాంధీకి నివాళులర్పిస్తున్న అధికారులు

శ్రీశైలం, జనవరి 26: శ్రీశైలం దేవస్థానంలో 75వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. దేవస్థానం కార్యాలయం పరిపాలనా భవనం ప్రాంగణంలో ఈఓ డి.పెద్దిరాజు మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలను సమర్పించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

గోకుల్ కృష్ణారెడ్డి హౌస్ అరెస్టు

- మౌన దీక్ష చేయకుండా అడ్డుకున్న పోలీసులు
- శిల్పా కుటుంబంపై మరోసారి విరుచుకుపడ్డ జడ్పీటీసీ
- మీ అక్రమాలపై చర్చకు సిద్ధమా? అంటూ సవాల్

నంద్యాల క్రైం, జనవరి 26: వైసీపీకి చెందిన జడ్పీటీసీ సభ్యుడు గోపవరం గోకుల్ కృష్ణారెడ్డి మౌన దీక్ష చేయకుండా పోలీసులు అడ్డుకున్నారు. శుక్రవారం నంద్యాలలోని గాంధీ చౌక్‌లో స్థానికుల ఆత్మగౌరవ మౌన దీక్ష కార్యక్రమాన్ని గోకుల్ తలపెట్టాడు. అయితే పోలీసులు మండలంలోని భీమవరంలో నివాసం ఉంటున్న ఆయన ఇంటికి వెళ్లి దీక్ష చేసేందుకు అనుమతి లేదని హౌస్ అరెస్ట్ చేశారు. దీంతో పోలీసుల తీరు, నంద్యాల వైసీపీ ప్రజాప్రతినిధుల వ్యవహారంపై గోకుల్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. స్థానికులమైన తాము పోటీలోకి వస్తే శిల్పా అడ్డుకోవడం ఏంటని, శిల్పా కుటుంబ సభ్యులే పదవులు అనుభవించాలా అని ప్రశ్నించారు. ఈ విషయం రాష్ట్ర అధిష్ఠానం దృష్టికి తీసుకువెళతానని హెచ్చరించారు. పదవుల కోసం రాజకీయాల్లోకి వచ్చిన కుటుంబం తమది కాదని, 150 ఏళ్ల నుంచి రాజకీయాల్లో ఉన్నామని గుర్తు చేశారు. ఇటీవల నంద్యాలలో జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్రలో మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బ్రిటీష్‌వాళ్లనే తరిమికొట్టిన ఘనత తమ కుటుంబానిదని గుర్తు చేశారు. మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవి చేసిన అరాచకాలను ప్రజల ముందుకు తీసుకువెళ్లి వారి గుట్టు రట్టు చేస్తానని హెచ్చరించారు. పేదలకు ఇచ్చే ఇంటి పట్టాలను అమ్ముకున్నారని ఆరోపించారు. మెడికల్ కళాశాలకు భీమవరంలో ఉన్న తమ సొంత పొలాలను ఇస్తామన్నా స్వీకరించకుండా వారి ఆస్తుల విలువను పెంచుకునేందుకు బంగారంలాంటి ఆర్‌ఏఆర్‌ఎస్ భూముల్లో ఏర్పాటు చేయించడం నిజం కాదా అని ప్రశ్నించారు. మున్సిపాల్టీలో జరిగే అవినీతి చిట్టా పద్దులన్నీ ప్రజల ముందు పెడతానని, వాటిపై బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. కాగా మూడు రోజుల క్రితం స్థానికుల ఆత్మగౌరవ యాత్ర పేరుతో చేపట్టిన కార్యక్రమాన్ని పోలీసులు భగ్నం చేయడంతో శిల్పా కుటుంబంపై కృష్ణారెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు చేసిన విషయం తెలిసిందే. ఆయన చేస్తున్న మౌన దీక్షను భగ్నం చేయడంతో మరోసారి శిల్పా కుటుంబంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. దీంతో వైసీపీలో విభేదాలు తారాస్థాయికి చేరాయన్న చర్చ సాగుతోంది.


పోలీసులు అడ్డుకోవడంతో మీడియాతో మాట్లాడుతున్న గోకుల్ కృష్ణారెడ్డి

మళ్లీ మొదటికి..!

- మరోసారి కుంగిన గోరుకల్లు రిజర్వాయర్ రాతి పరుపు
- మరమ్మతులు చేపట్టిన ప్రదేశంలోనే..
- రివిట్‌మెంట్ పటిష్టతను గుర్తించడంలో అధికారులు విఫలం


రాతిపరుపు కుంగిన గోరుకల్లు రిజర్వాయర్

పాణ్యం, జనవరి 26 : గోరుకల్లు రిజర్వాయర్ రాతి పరుపు మళ్లీ కుంగింది. గత ఏడాది మేలో మరమ్మతులు చేపట్టిన ప్రదేశంలోనే రాతి పరుపు కుంగింది. ఏడు నెలలకే రిజర్వాయర్ రాతి పరుపు మరోసారి కుంగడంపై రైతులు, స్థానిక గోరుకల్లు గ్రామస్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రూ.150 కోట్లతో నాణ్యత లేని పనులు చేశారని రైతులు ఆరోపిస్తున్నారు. రివిట్‌మెంట్ పటిష్టతను గుర్తించడంలో అధికారులు విఫలమయ్యారని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం రిజర్వాయర్‌లో 4. 5 టీఎంసీల నిరు నిల్వ ఉంది. మళ్లీ ఈ నీటిని కిందికి వదలి మరమ్మతులు చేపడతారా లేదా అన్న ప్రశ్న రైతుల్లో నెలకొంది.



ఆందోళన చెందాల్సిన పని లేదు

రిజర్వాయర్ రివిట్‌మెంట్ కుంగడంపై ఆందోళన చెందాల్సిన పనిలేదు. రాతిపరుపు కుంగడం సర్వసాధారణమే. రిజర్వాయర్‌లో నీటి నిల్వ తగ్గిన అనంతరం ప్రతిపాదనలు తయారు చేసి పనులు చేపడతాం. రాతిపరుపు కుంగడాన్ని ముందుగా గుర్తించలేం. కుంగడం మెయింటెనెన్స్‌లో భాగమే. ఇప్పటి వరకు రైతులకు మెట్ట పంటలకు 15 రోజుల క్రితం వరకు నీరు అందించాం. రబీకి నీరు అందించాల్సి ఉంది. రిజర్వాయర్ మిగిలిన పనులకు ఇప్పటికే రూ.90 కోట్లకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాం. ఇంకా మెట్ట పంటలకు నీరు అందించాల్సి ఉంది. నీరు తగ్గిన తర్వాత మరమ్మతులు చేపడతాం.

-కబీర్, ఛీఫ్ ఇంజనీరు, జలవనరుల శాఖ



ప్రశంసాపత్రం అందుకుంటున్న జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య

ఉత్తమ ఉద్యోగులకు పురస్కారాలు

నంద్యాల, జనవరి 26 (ఆంధ్రజ్యోతి)/ కర్నూలు: గణతంత్ర వేడుకల్లో భాగంగా కర్నూలు, నంద్యాల జిల్లాల పరిధిలో వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి మంగళవారం సేవా పురస్కారాల ప్రదానోత్సవం పండుగలా సాగింది. విధి నిర్వహణలో ఉత్తమ పనితీరును కనబరచిన వారికి పురస్కారాలు అందజేయడం ఆనవాయితీ. అందులో భాగంగా ఈసారి పురస్కారాలకు వందల సంఖ్యలో ఎంపిక చేశారు. కర్నూలులో జిల్లా కలెక్టర్ జి.సృజన, ఎస్పీ జి. కృష్ణకాంత్, నంద్యాలలో కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్, ఎస్పీ రఘువీర్ రెడ్డిలు పురస్కారాలను అందజేశారు.



ప్రశంసా పత్రం అందుకుంటున్న డీఆర్వో పుల్లయ్య

కర్నూలు జిల్లా...



రామగిడ్డయ్య డీఎంహెచ్‌వో; జేడీ వరలక్ష్మి వ్యవసాయ శాఖ; వెంకటలక్ష్మి ఐసీడీఎస్ పీడీ; భార్గవ్ తేజ కమిషనర్; మధుసూదన్ రావు డీఆర్వో; హరిప్రసాద్ ఆర్డీవో; రామలక్ష్మి పత్తికొండ ఆర్డీవో; రాయిస్ ఫాతిమా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమాధికారి

నాసర రెడ్డి జడ్పీ సీఈవో; మునికన్నన్ భూసర్వే రికార్డు అధికారి; రామచంద్రయ్య డీటీవో; హిమప్రభాకర్ సీపీవో రాజు; పర్వీన్ జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి; నాగరాజు నాయుడు డీపీవో; విజయ టూరిజం అధికారి; శ్రీనాథ్ డీఆర్వో ఏవో

మురళి ఎన్నికల సూపరింటెండెంట్; గిరి కుమార్ రెడ్డి డీటీ; రంగమ్మ జిల్లా సైన్స్ అధికారి; శ్యామూల్ పాల్ డీఈవో ఏడీ; కేవీ సుబ్బారెడ్డి విద్యాసంస్థల అధినేత; సిద్దలింగమూర్తి హౌసింగ్ పీడీ; రమణ సెట్కూరు సీఈవో; కళ్యాణి స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్

రామాంజనేయులు కోఆపరేటివ్ సీఈవో; శ్రీనివాస కుమార్ పోలీసు శాఖ; నాగేశ్వరరావు ఎక్సైజ్ అధికారి; నాగశివలీల మెప్మా పీడీ; నాగేశ్వరరావు ఆర్‌డబ్ల్యూ ఎస్ఎస్ఈ; సోమశేఖర్ రెడ్డి పరిశ్రమల శాఖ జీఎం; రాము కలెక్టరేట్ సిబ్బంది; వెంకోబ రెవెన్యూ సిబ్బంది

రాజేశ్వరి తహసీల్దార్, కృష్ణగిరి; రామలక్ష్మి డీటీ, కృష్ణగిరి; కే.విజయశేఖర్ కర్నూలు డీఎస్పీ; శ్రీనివాసరెడ్డి పత్తికొండ డీఎస్పీ; బసవశేఖర్ జడ్పీ ఏవో; హుశేన్‌బాషా ట్రాఫిక్ ఆర్ఎస్ఐ; నాగరాజు, పోలీసు శాఖ; చిన్న రాముడు, కేఎంసీ మేనేజర్

రాజు కేఎంసీ ఆర్ఐ; అనిల్ కుమార్, శానిటరీ ఎస్ఐ; షబ్బీర్ డీపీఆర్వో సిబ్బంది; శివనారాయణ్ శర్మ ఆదోని సబ్ కలెక్టర్; దేవకాంత్ డీపీఆర్వో సిబ్బంది; ప్రీతం రెడ్డి, సీఐ, నంద్యాల; నరసింహులు, సీఐ, నంద్యాల; వెంకటేశ్వర్లు, సీఐ, నంద్యాల

నంద్యాల జిల్లా...



శ్రీనివాసులు, తహసీల్దారు, నంద్యాల.; శ్రీధర్‌రెడ్డి, పీడీ, డీఆర్‌డీఏ; శ్రీనివాసులు, ఆర్డీఓ; డి.వెంకటదాసు, అసిస్టెంట్ కమిషనరు; రమేశ్‌బాబు, కమిషనర్ ఆళ్లగడ్డ.; పి.సందీప్‌కుమార్, ఫైపిస్ట్; అమర్నాథ్‌రెడ్డి, వైద్యాధికారి, రుద్రవరం; శ్రీనివాసులు, ఎంపీడీఓ, డోన్

జి అశోక్, ఎస్ఐ, పాములపాడు.; వెంకటేశ్వర్లు, ఏఈ, పగిడ్యాల; నాగేంద్రుడు, ఈవోఆర్‌డీ, శిరివెళ్ల.; ప్రసాద్‌రెడ్డి, విద్యుత్‌శాఖ; శివరాములయ్య, ఎంపీడీఓ; రామేశ్వరరెడ్డి, ఈసీ, మహానంది; అబ్దుల్ ఖలీఖ్, ఈఓఆర్‌డీ; రామాచారి, కానిస్టేబుల్

విజయ్‌కుమార్, ఎస్ఐ, జలదుర్గం; సుధాకర్‌రెడ్డి, సీఐ, ప్యాపిలి; సురేశ్ కానిస్టేబుల్, వెలుగోడు.; అమానుల్లా, ఎంపీడీఓ; కే.మధావిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్; సుధాకర్‌రెడ్డి, డీఈఓ; లక్ష్మీదేవి, జిల్లా ఖజానా అధికారి; టి.శ్రీనివాసులు, డీపీటీఓ

జఫ్రుల్లా, డీసీహెచ్ఎస్; మనోహర్, ఎస్ఈ, ఆర్‌డబ్ల్యూఎస్; శ్రీధర్‌రెడ్డి, ఎస్ఈ, ఆర్అండ్‌బీ; నరసింహారావు, సూపరింటెండెంట్; ఆదినారాయణ, సూపరింటెండెంట్; శుభాకర్, తహసీల్దార్; సీరాజుద్దీన్, ఏఓ, ఆత్మకూరు

నిఖిల్, సీసీ, డీఆర్వో; అక్బర్, డ్రైవర్, డీఆర్వో; నాగభూషణం, సీఐ, ఆత్మకూరు.; ఉమామహేశ్వరరెడ్డి, ఏఈ, ఆత్మకూరు.; అనురాధ, సివిల్ సర్జన్, డోన్.; సుజాత, గైనకాలజిస్ట్, ఆళ్లగడ్డ.; లలిత, సివిల్ సర్జన్, బనగానపల్లె.

సాగరిక, గైనకాలజిస్ట్, బేతంచర్ల.; నరసింహులు, ఎస్ఐ, ఆళ్లగడ్డ; వెంకటరాముడు, ఏఎస్పీ; సందీప్, ఎస్పీ డీఎస్పీ; మారుతీరావు, డీఎస్పీ; సూర్యమౌళి, ఎస్పీ సీఐ; హరినాథరెడ్డి, ఎస్పీ ఎస్ఐ

బీసీల నిధులు దారి మళ్లించారు

కర్నూలు నియోజకవర్గ ఇన్‌చార్జి టీజీ భరత్



బీసీ సదస్సులో మాట్లాడుతున్న టీజీ భరత్

కర్నూలు(అర్బన్), జనవరి 26: ఈ ఐదేళ్లలో బీసీలకు చెందిన రూ.75 వేల కోట్లను వైసీపీ ప్రభుత్వం దారి మళ్లించిందని కర్నూలు టీడీపీ ఇన్‌చార్జి టీజీ భరత్ అన్నారు. శుక్రవారం నగరంలోని రాంబొట్ల దేవాలయం వద్ద నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో జయహో బీసీ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు సరైన గౌరవం, గుర్తింపు తెలుగు దేశం పార్టీ ఇచ్చిందన్నారు. ఈ ప్రభుత్వంలో పేరుకే 56 కార్పొరేషన్లు ఉన్నాయని, నిధులు మాత్రం ఏమి లేవన్నారు. అప్పట్లో కార్పొరేషన్ చైర్మన్లకు ప్రత్యేక విలువ ఉండేదన్నారు. ఇప్పుడు పదవులు ఉన్నా.. పవర్ లేకుండా పోయిందన్నారు. ఇక కర్నూలులో 80 వేల ఓటు బ్యాంక్ బీసీలకు ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో అందరూ ఏకం కావాలన్నారు. భవిష్యత్‌లో కర్నూలు రెండు అసెంబ్లీ నియోజకవర్గాలుగా ఏర్పడితే ఒక సీటు బీసీలకు ఇచ్చేలా ఐక్యత చాటాలని సూచించారు. మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప మాట్లాడుతూ టీడీపీలో బీసీలకు సముచిత గౌరవం దక్కుతుందన్నారు. కార్యక్రమంలో జనసేన నేత అర్షద్, నాగరాజు యాదవ్, పరిశీలకులు శ్రీనివాసమూర్తి, బీసీ సెల్ అధ్యక్షులు సత్రం రామక్రిష్ణ, కార్పొరేటర్లు విజయకుమారి, పరమేష్, శివరాజు, నాయకులు సుభాస్, రాజుయాదవ్, సంజీవ లక్ష్మి, ముంతాజ్ బేగం, తిరుపాల్‌బాబు, మహేష్‌గౌడ్, అమర్నాథ్ గౌడ్, నందిమదు, నాగేశ్వరి, సుబ్బారావు పాల్గొన్నారు.

రైతు సంక్షేమంతోనే సహకార బ్యాంకు మనుగడ

డీసీసీబీ చైర్‌పర్సన్ విజయ మనోహరి

కర్నూలు(అగ్రికల్చర్), జనవరి 26 : అందరికీ అన్నం పెట్టే రైతన్న బాగుంటేనే సహకార కేంద్ర బ్యాంకు మనుగడ సాగిస్తుందని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్‌పర్సన్ విజయ మనోహరి అన్నారు. శుక్రవారం కర్నూలు నగరంలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రాంగణంలో ఆమె రిపబ్లిక్ డే సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో బ్యాంకు సీఈవో రామాంజనేయులు, డీజీఎంలు ఉమామహేశ్వరరెడ్డి, శివకుమార్, నాగిరెడ్డి, జీఎం శివలీల పాల్గొన్నారు.



జాతీయ జెండాను ఎగురవేస్తున్న చైర్‌పర్సన్

జూనియర్ సివిల్ జడ్జిలుగా ఇద్దరు ఎంపిక



బి.జశ్వంతి యాదవ్



ఎస్.నమ్రత

కర్నూలు(లీగల్), జనవరి 26: నగరానికి చెందిన ఇద్దరు మహిళా న్యాయవాదులు జూనియర్ సివిల్ జడ్జిలుగా ఎంపికయ్యారు. బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు బి.మురళిమోహన్ యాదవ్ కుమార్తె బి.జశ్వంతి యాదవ్ జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికయ్యారు. గత ఏడాది విడుదలైన జేసీజే పోటీ పరీక్షల్లో ఆమె ఉత్తీర్ణులయ్యారు. ఈమె గత ఏడాదిగా స్థానిక సీనియర్ న్యాయవాది ఏ.శివరామయ్య వద్ద జూనియర్‌గా పని చేశారు. ఈమె ఎంపికపై బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగభూషణం నాయుడు, ప్రధాన కార్యదర్శి చక్రపాణి, పలువురు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే స్థానిక నరసింహారెడ్డినగర్‌కు చెందిన ఎస్.నమ్రత కూడా జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికయ్యారు. ఈమె విశాఖపట్నంలోని నేషనల్ లా యూనివర్సిటీలో 2022లో లాకోర్సు పూర్తి చేశారు. ఈమె ఎంపికపై వీరశైవ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ ఎస్‌వీ శివరాజ్, అధ్యక్షుడు మల్లికార్జునప్ప, కార్యదర్శి చంద్రశేఖరప్పలు హర్షం వ్యక్తం చేశారు.

వైసీపీకి ఏడు సీట్లు కూడా రావు

మాజీ మంత్రి భూమా అఖిలప్రియ



రాకదలిరా బహిరంగవేదక ఏర్పాటుకు పూజాకార్యక్రమాలు చేస్తున్న కేఈ శ్యాంబాబు



సభా స్థలాన్ని పరిశీలిస్తున్న కేఈ ప్రభాకర్, శ్యాంబాబు తదితరులు

పత్తికొండ, జనవరి 26 : వైసీపీకి వచ్చే ఎన్నికల్లో ఏడు సీట్లు కూడా రావని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. ఈ నెల 28న పత్తికొండలో జరగనున్న చంద్రబాబు రా.. కదలిరా కార్యక్రమం ఏర్పాట్లు, హెలిప్యాడ్‌ను శుక్రవారం టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు విలేకర్లతో మాట్లాడారు. పత్తికొండలో చంద్రబాబు చేపట్టనున్న బహిరంగ సభను లక్ష మందితో నిర్వహించనున్నామని తెలిపారు. 70 రోజులలో జగన్ పాలనకు అంతం తప్పదన్నారు. చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. వైసీపీ తరఫున ఎంపీ అభ్యర్థులుగా పోటీ చేసేందుకు ఎవరూ ముందుకు రావడం లేదని, మరో పది రోజుల్లో ఎమ్మెల్యేలు కూడా పోటీకి దూరంగా పారిపోయే పరిస్థితుల ఉన్నాయని తెలిపారు. పార్టీలో పరిస్థితి ఇలాఉంటే ఎంపీగా పోటీ చేయాలంటే రూ.100 కోట్లు, ఎమ్మెల్యేగా పోటీ చేయాలంటే రూ.30 కోట్లతో రావాలని జగన్ రాజకీయ వ్యాపారం చేయడం దారుణమన్నారు. మరోసారి మోసం చేసేందుకు దొంగల ముఠా ప్రజల ముందుకు రానుందని, అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

పూజా కార్యక్రమాలతో బహిరంగ సభ వేదిక పనులు

చంద్రబాబు నాయుడు రా.. కదలిరా బహిరంగ సభ వేదిక ఏర్పాటు పనులకు నియోజకవర్గ ఇన్‌చార్జి కేఈ శ్యాంబాబు శుక్రవారం పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీటీ నాయుడు, మాజీ మంత్రి కేఈ ప్రభాకర్, దీపక్‌రెడ్డి, ఆకెపోగు ప్రభాకర్‌లు పరిశీలించారు. రాత్రి వరకు అక్కడే ఉండి పనులను పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల పరిశీలకుడు, మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి, జిల్లా అధ్యక్షుడు బీటీ నాయుడు, మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, టీడీపీ రాష్ట్ర నాయకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, బత్తిన వెంకట్రాముడు, ప్రమోద్‌కుమార్‌రెడ్డి, వలసల రామక్రిష్ణ, సాంబశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యానికి జగన్ తూట్లు

శ్రీసత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడు పార్థసారథి

ఎమ్మిగనూరు, జనవరి 26: గ్రామ స్వరాజ్యానికి సీఎం జగన్ తూట్లు పొడిశారని శ్రీసత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడు బీకే పార్థసారథి అన్నారు. శుకవారం పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ అధికారంలోకి వచ్చిన ఈ నాలుగున్నరేళ్లలో వ్యవస్థలన్నింటినీ నాశనం చేశారని విమర్శించారు. గ్రామాల్లో కనీసం తాగు నీరు, పారిశుధ్యం పనులకు నిధులు లేని పరిస్థితి దాపురించిందన్నారు. గ్రామాలకు కేంద్రం మంజూరు చేసిన నిధులను దారిమళ్లించి జగన్ తన పథకాలకు వాడుకున్నారని విమర్శించారు. వ్యవస్థలను ఐదు భాగాలుగా విభజించి జగన్ తన ముఖ్య అనుచరులైన ఐదుగురు రెడ్లకు కట్టబెట్టారని, దీంతో మిగతా రెడ్లంతా బాధ పడుతన్నారన్నారు. ఎన్నికలు వస్తున్నందునే బీసీ జపం చేస్తున్నారని ఆరోపించారు. ఈ నెల 28న పత్తికొండలో నిర్వహిస్తున్న చంద్రబాబు విజయవంతం చేయాలని కోరారు. ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి అవినీతి తిమింగళమని మాజీ ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి ధ్వజమెత్తారు. గంగిరెడ్డిపై విజిలెన్స్ విచారణ చేసి అవినీతి చిట్టాను బయటపెట్టాని డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న పార్థసారథి



జాతీయ పతాకానికి వందనం



ఆంధ్రజ్యోతి కార్యాలయంలో గణతంత్ర వేడుకలు

కర్నూలు రూరల్, జనవరి 26 : ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో శుక్రవారం 75వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ ఆకుల లక్ష్మణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎడిషన్ ఇన్‌చార్జి చల్లా నవీన్ కుమార్ నాయుడు, ఏసీఎం సోమశంకర్ రెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

నంద్యాల

నంద్యాల, నందికొట్కూరు, శ్రీశైలం, పాణ్యం

మున్సిపల్ సహాయ కమిషనర్ మాచర్లకు బదిలీ

నంద్యాల టౌన్, జనవరి 26: నంద్యాల మున్సిపల్ సహాయ కమిషనర్ డి.వెంకటదాసును మాచర్ల మున్సిపల్ కమిషనర్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వై.శ్రీలక్ష్మి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. త్వరలో జరగబోయే ఎన్నికల నేపథ్యంలో స్థానికంగా ఎక్కువ కాలం పని చేసిన వివిధ హోదాల్లోని అధికారులను పురపాలక శాఖ బదిలీలు చేసింది. ఇందులో భాగంగా నంద్యాల సహాయ కమిషనర్ డి.వెంకటదాసును మాచర్లకు బదిలీ చేశారు. ఈయన స్థానంలో ఎవరినీ నియమించలేదు.

రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీలకు ఆర్జీఎం విద్యార్థినులు



విద్యార్థినులను అభినందిస్తున్న ఆర్జీఎం ఎండీ శివరాం

పాణ్యం, జనవరి 26 : రాష్ట్రస్థాయి త్రోబాల్ జిల్లా మహిళా జట్టుకు ఆర్జీఎం విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జయచంద్ర ప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 25న కేశ వరెడ్డి రెసిడెన్షియల్ పాఠశాలలో జరిగిన రాష్ట్రస్థాయి ఎంపిక పోటీలలో కళాశాలకు చెందిన సీఎస్ఈ విద్యార్థిని లహరి, జీవిత ఎంపికయ్యారన్నారు. ఈ మేరకు విద్యార్థినులను కళాశాల ఎండీ శివ రాం అభినందించారు. ఈనెల 27, 28 తేదీలలో ధర్మవరంలో జరిగే రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలలో విద్యార్థులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ అశోక్‌కుమార్, పిడిలు వెంకటేశ్, వెంకటేశ్వరనాయక్, మారుతిలు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు ప్రశంస

కొత్తపల్లి, జనవరి 26: 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం కొత్తపల్లి తహసీల్దార్ చంద్రశేఖర్ నాయక్, ఎంపీడీవో మేరీ, డిప్యూటీ తహసీల్దార్ పెద్దన్న, కంప్యూటర్ ఆపరేటర్ ఈశ్వర్ సేవలను ప్రభుత్వం గుర్తించి కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలానీ సమూన్ చేతుల మీదుగా నంద్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఉత్తమ సేవా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్, ఎంపీడీవో మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావం సహచర అధికారులు, సిబ్బంది, ప్రజల సహకారంతో ఉత్తమ సేవలు అందించినందుకు ప్రభుత్వం నుంచి ఉత్తమ సేవా ప్రశంసాపత్రాలు అందుకోవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

విద్యార్థులు కష్టపడేతత్వాన్ని అలవర్చుకోవాలి

నంద్యాల టౌన్, జనవరి 26: వ్యవసాయ విద్యను అభ్యసించే విద్యార్థులందరూ కష్టపడేతత్వాన్ని అలవర్చుకోవాలని నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం ఏడీఆర్ డాక్టర్ ఎన్‌సీ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం భారత 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆర్ఏఆర్ఎస్ ఆవరణంలో మువ్వన్నెల జెండా ఎగుర వేసి, వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా ఏడీఆర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమకు ఇచ్చిన స్వేచ్ఛను ఇతరుల స్వేచ్ఛకు భంగం కలగకుండా రాజ్యాంగాన్ని అనుసరిస్తూ విజ్ఞతతో నడుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఏఆర్ఎస్ శాస్త్రవేత్తలు, బోధన, బోధనేతర సిబ్బంది, వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు రాయలసీమ నిజ దర్శన దీక్ష

నంద్యాల టౌన్, జనవరి 26: వెనుకబడిన రాయలసీమ అభివృద్ధికి అవసరమైన అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి, వివిధ పార్టీల మద్దతు కూడగట్టడానికి రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆధ్వర్యంలో శనివారం నంద్యాలలో నిజదర్శన దీక్షను నిర్వహిస్తున్నట్లు సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ తాలుకా పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు దీక్ష జరుగుతుందని పేర్కొన్నారు. రాయలసీమ నీటి హక్కులను, తెలంగాణాకు చెందేలాగా గత ఏడాది అక్టోబరు 6న కేంద్రం తెచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాయలసీమ హక్కుగా ఉన్న కృష్ణా జలాల సమర్థవంత వినియోగానికి కార్యాచరణ, కర్నూలులో కృష్ణా యాజమాన్య బోర్డును ఏర్పాటు చేయాలని అన్నారు. చెరువుల నిర్మాణం, రాష్ట్ర విభజన చట్టం హక్కులు కల్పించిన తెలుగుగంగ, గాలేరు -నగరి, హంద్రీ - నీవా, వెలుగొండ ప్రాజెక్టుల నిర్మాణం సత్వరమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పట్టిసీమ ద్వారా ఆదా అయ్యే గోదావరి జలాలను రాయలసీమ ప్రాజెక్టులకు చట్టబద్ధంగా కేటాయించాలని కోరారు. నిజదర్శన దీక్షలో రైతులు, విద్యార్థులు, మహిళలు, కార్మికులు, వర్తక వ్యాపారులు, రాయలసీమ ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బొజ్జా దశరథరామిరెడ్డి కోరారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

గడివేముల, జనవరి 26: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని జిల్లా పరిషత్ మాజీ కో-ఆప్షన్ మెంబర్, టీడీపీ నాయకుడు ఎస్ఏ రఫిక్ అన్నారు. మండలంలోని బిలకలగూడురు గ్రామంలో శుక్రవారం టీడీపీ నాయకులు ఎస్ఏ రఫిక్, సుదర్శన్‌రెడ్డి, జయప్రకాష్‌రెడ్డిలు బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే పథకాలను ప్రజలకు పేర్కొన్నారు. వైసీపీ పాలనలో ఉద్యోగ అవకాశాలు లేవని అన్నారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశన్నంటాయని అన్నారు. ప్రజలు వైసీపీ ప్రభుత్వంపై విరక్తి చెందారని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ విజయం తథ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా స్వామి, అమ్మవార్లకు ఊయల సేవ

శ్రీశైలం, జనవరి 26: శ్రీశైలం మహా క్షేత్రంలో లోకకల్యాణార్థం శుక్రవారం స్వామి, అమ్మవార్లకు ఊయలసేవను దేవస్థానం ఘనంగా నిర్వహించింది. పూజా కార్యక్రమంలో ముందుగా మహాగణపతి స్వామికి పూజలు జరిపించారు. అనంతరం స్వామి, అమ్మవార్లను ఊయలలో ఆశీనులనుజేసి పూజలు జరిపారు. అమ్మవారికి అష్టోత్తరం, త్రిశతి, ఖడ్గమాల, సహస్ర నామపూజలు, స్వామివారికి సహస్రనామార్చన పూజలు నిర్వహించి మంగళహారతులను సమర్పించారు.

ఆకట్టుకున్న కళా ప్రదర్శనలు

శ్రీశైలం, జనవరి 26: శ్రీశైలం దేవస్థానం ధర్మపథంలో భాగంగా నిర్వహిస్తున్న నిత్యకళారాధన కార్యక్రమంలో శుక్రవారం సాయంత్రం హైదరాబాద్‌కు చెందిన చక్కిలం రజనిమై బృందం సంప్రదాయ నృత్య ప్రదర్శన చేశారు. ఆలయ దక్షిణ మాఢవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద నిర్వహించిన కార్యక్రమంలో మూషిక వాహన, విఘ్నరాజం భజే, గజవదన, శివ తాండవం తదితర గీతాలకు ప్రణవి, మోక్ష, వేద, జశ్వికరెడ్డి తదితరులు నృత్య ప్రదర్శనతో ఆకట్టుకున్నారు.

భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం: కాంగ్రెస్

నంద్యాల టౌన్, జనవరి 26: భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందామని నంద్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జె.లక్ష్మీనరసింహ యాదవ్ అన్నారు. శుక్రవారం భారత 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం వద్ద మువ్వన్నెల జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ దేశంలో భిన్నత్వంలో ఏకత్వాన్ని చూడాల్సి ఉందని అన్నారు. ఈ నెల 29వ తేదీన ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కర్నూలుకు వస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు.

భయంతోనే తప్పుకుంటానంటున్న జగన్‌రెడ్డి

నందికొట్కూరు రూరల్, జనవరి 26: ప్రజలు తరిమి కొడతారన్న భయంతోనే ముందుగానే తప్పుకుంటానని జగన్ రెడ్డి అనడం హాస్యాస్పదంగా ఉందని నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి అన్నారు. శుక్రవారం అల్లూరు గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ అస్థవ్యస్తమైన దిక్కు మాలిన పాలనపై ప్రజల్లో వస్తున్న తిరుగు బాబుటను ముందుగానే ఊహించాడని అన్నారు.



గోస్పాడులో జెండా వందనం చేస్తున్న తహసీల్దార్



పగిడ్యాల పోలీసు స్టేషన్‌లో



నంద్యాలలో కాంగ్రెస్ నాయకుల జెండా వందనం

త్రివర్ణ జెండా రెపరెపలు



దామగట్ల జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో..



నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో..

(ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్)

75వ గణతంత్ర వేడుకలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, కార్యాలయాలు, ఆసుపత్రుల్లో మువ్వన్నెల జెండాను ఎగురవేసి స్వాతంత్య్ర సమరయోధులను స్మరించుకున్నారు. మనల్ని మనమే పాలించుకున్న సుదినమే నేటి గణతంత్ర దినోత్సవమని ఘనంగా చాటారు. నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రవిచంద్రారెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాష, చైరపర్సన్ మాబున్నీసా, పలువురు కౌన్సిలర్లు వేడుకల్లో పాల్గొన్నారు. ఆత్మకూరు ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ఎం.దాసు, అటవీ డివిజన్ కార్యాలయంలో డిప్యూటీ డైరెక్టర్ అలాన్‌చోంగ్‌టెరాన్, పోలీసుస్టేషన్‌లో డీఎస్పీ శ్రీనివాసరావు, సీనియర్ సివిల్ కోర్టులో న్యాయాధికారి వెంకటేశ్వరరావు, తహసీల్దార్ ఉమారాణి, ఎంపీడీవో మోహన్‌కుమార్ జెండావిష్కరణ చేశారు. గోస్పాడు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విజయశేఖర్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఆర్థర్ సైమాన్, ఎంపీడీవో నాగ అనసూయ, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ మల్లికార్జున త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేశారు. బండిఆత్మకూరులో మండల అధ్యక్షులు దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, ఎంపీడీవో వాసుదేవగుప్త, తహసీల్దార్ రవికుమార్, ఎస్ఐ మల్లికార్జున, ఏఈ ప్రసాదరెడ్డి, ఎఫ్ఆర్ఓ నజీర్‌ఝా, ఏపీఎం రాజశేఖర్‌రెడ్డి, గ్రంథాలయ అధికారి మధు, ఏవో స్వాతి, డాక్టర్లు భావన, అనూష, గౌసియా, కార్యదర్శులు ఆయాకార్యాలయాల ఎదుట త్రివర్ణ పతాకాలు ఎగుర వేశారు. ఆత్మకూరు మండలం వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం వెంకటరమణ, సర్పంచు మహానంది గంగాదేవి ఆధ్వర్యంలో, కొట్టాల చెరువు, బైర్లూటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు గోపాల్,పవన్‌కుమార్,గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో, ఆయా గ్రామాల సచివాలయాల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మహానంది మండలంలోని తిమ్మాపురం ఎంపీపీ యశస్వినిరెడ్డి, తహసీల్దార్ జనార్దన్‌శెట్టి, మహానంది దేవస్థానం ప్రధాన కార్యాలయంలో పాలకమండలి చైర్మన్ కొమ్మా మహేశ్వరరెడ్డి,ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్‌రెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ నాగేంద్రప్రసాద్, ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ప్రిన్సిపాల్ అంబమ్మ, గోపవరం లో గ్రామ సర్పంచు సుదర్శనం, పంచాయతీ కార్యదర్శి కలువ భాస్కర్ పతాకావిష్కరణ చేశారు. నందికొట్కూరులో తహసీల్దార్ రాజశేఖర్‌బాబు , ఎంపీడీవో శోభారాణి జెండాను ఆవిష్కరించి గౌరవవందనం చేశారు. ఎక్సైజ్ శాఖలో సి.ఐ సీతారామిరెడ్డి, ఎస్.ఐ నాగరాజు, పోలీస్‌స్టేషన్‌లో సి.ఐ. విజయభాస్కర్, అర్బన్ సి.ఐ ప్రకాష్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి ఆవిష్కరించారు. అలాగే మార్కెట్‌యార్డులో వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు షేక్ రహత్ అబ్దుల్ జబ్బార్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శాప్ ఛైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అలాగే పగిడ్యాల లో తహసీల్దార్ భారతి, ఎంపీడీవో కార్యాలయంలో జడ్పీటీసీ పుల్యాల దివ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. గడివేముల తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో శివమల్లేశ్వరప్ప, పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ బీటీ వెంకటసుబ్బయ్య, రాజరాజేశ్వరి హైస్కూల్‌లో కరస్పాండెంట్ రామేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కొత్తపల్లిలో తహసీల్దార్ చంద్రశేఖర్ నాయక్, ఎంపీపీ కిచ్చెన్నగారి కుసుమలత, పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐ వెంకటేశ్వర్లు జెండావిష్కరించారు.



నందికొట్కూరు మున్సిపల్ కార్యాలయంలో ..



శ్రీశైలం దేవస్థానంలో...



ఆత్మకూరులో మున్సిపల్ కార్యాలయంలో...



నంద్యాల ఆర్ఏఆర్ఎస్ కార్యాలయంలో..



ఆత్మకూరు టీడీపీ కార్యాలయంలో

టీడీపీతోనే బీసీల అభివృద్ధి





అభివాదం చేస్తున్న మాండ్రశివానందరెడ్డి, టీడీపీ నాయకులు, సభకు హాజరైన బీసీలు

- ఒక్కచాన్స్ అంటూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడు
- నంద్యాల పార్లమెంట్ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి
- పాములపాడులో జయహో బీసీ సభ
- జూపాడుబంగ్లా సర్పంచు, ఎంపీటీసీ, అల్లూరు, తరిగోపుల వైసీపీ నాయకుల చేరిక

పాములపాడు, జనవరి 26 : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి టీడీపీలోనే సాధ్యమని టీడీపీ నంద్యాల పార్లమెంట్ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి అన్నారు. శుక్రవారం పాములపాడులో మండల నాయకులు గోవిందు, మధు ఆధ్వర్యంలో నిర్వహించిన జయహో బీసీ కార్యక్రమానికి మాండ్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర ఎస్సీసెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జయసూర్య, టీడీపీ సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు యాదవ్, శివశంకర్, జనసేన నాయకులు రాము, రవితో కలిసి మాట్లాడారు. బీసీల ఆత్మగౌరవం కాపాడేందుకు బీసీ రక్షణ చట్టం తెస్తున్న ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. ఒక్కచాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని మండిపడ్డారు. రాబోయో ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని కోరారు. టీడీపీ నాయకులు మహేశ్‌నాయుడు, కాకరవాడ చిన్న వెంకటస్వామి, నాగముని, తిమ్మారెడ్డి, రవీంద్రరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, చంద్రశేఖర్, బండ్లమూరి వెంకటేశ్వరరావు, లక్ష్మికాంతరెడ్డి, స్వాములు, మల్లీశ్వరరెడ్డి, ఆదిక్రిష్ణ, పూసలక్రిష్ణ, హఫీజ్, సురేశ్, రామక్రిష్ణ, సత్యంరెడ్డి, శివరామయ్య, ఏసేపు, ఆదిరెడ్డి, రాముచౌదరి, నాగార్జునరెడ్డి, లింగేశ్వరగౌడ్ పాల్గొన్నారు.

ప్రజా తిరుగుబాటును

జగన్ గ్రహించాడు : ఫరూక్



నంద్యాల (నూనెపల్లె), జనవరి 26 : రాష్ట్రంలో వైసీపీపై ప్రజల తిరుగుబాటును సీఎం జగన్మోహన్‌రెడ్డి ముందే గ్రహించాడని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. శుక్రవారం నంద్యాలలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2021లో నంద్యాల పర్యటనలో జగన్మోహన్‌రెడ్డి నా వెంట్రుక కూడా పీకలేరని వ్యాఖ్యానించి 2022లో నన్నే నమ్మండని తన అస్తవ్యస్తమైన దిక్కుమాలిన పాలనపై ప్రజల్లో వస్తున్న తిరుగుబాటును ఊహించి హ్యాపీగా దిగిపోతా అనే స్థాయికి దిగజారిపోయాడని అన్నారు.

టీడీపీలోకి భారీ వలస



మాండ్ర సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు

నందికొట్కూరు రూరల్ జనవరి 26 : అల్లూరు గ్రామంలో మాండ్ర శివానందరెడ్డి సమక్షంలో తరిగోపుల గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు టీడీపీ నాయకులు నారాయణరెడ్డి, దొరబాబురెడ్డి, నాగార్జునరెడ్డి కోట్ల నారాయణరెడ్డిల ఆధ్వర్యంలో టీడపీలో చేరారు. శుక్రవారం అల్లూరు గ్రామంలో నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి సమక్షంలో తరిగోపుల గ్రామ వైసీపీ నాయకులు టీడీపీలో చేరారు. అలాగే జూపాడుబంగ్లా సర్పంచు బాలయ్య, వైసీపీ ఎంపీటీసీ కృపాకర్ మాండ్ర సమక్షంలో టీడీపీ కండువా కప్పుకున్నారు.

బుడ్డా సమక్షంలో ఆత్మకూరు వైసీపీ నేతల చేరిక

ఆత్మకూరు, జనవరి 26: ఆత్మకూరు పట్టణంలోని 10,15 వార్డులకు చెందిన వైసీపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. టీడీపీలో చేరిన వారిలో హరిగౌడ్, నాగేశ్వరగౌడ్, నరేంద్రగౌడ్, హరికుమార్‌గౌడ్, మల్లికార్జునగౌడ్, జంబులయ్య గౌడ్, ఆంజనేయులు గౌడ్ తో పాటు మరో 75కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి బుడ్డా టీడీపీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.



బుడ్డా సమక్షంలో టీడీపీలో చేరుతున్న ఆత్మకూరు పట్టణ 10,15 వార్డు ప్రజలు

రైతుల ప్రయోజనం కోసమే కొనుగోలు కేంద్రాలు : జేసీ



రైతులతో మాట్లాడుతున్న జేసీ రాహుల్‌కుమార్ రెడ్డి

గోస్పాడు, జనవరి 26: ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే లక్ష్యంతోనే జొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఎం.కృష్ణాపురం గ్రామంలో జొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి రైతులతో మాట్లాడారు. రైతులు తమ పేర్లను రైతు భరోసా కేంద్రాల్లో నమోదు చేయించుకోవాలని, ప్రభుత్వం క్వింటా జొన్న రూ.3180 కు మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆయన వెంట తహసీల్దార్ విజయశేఖర్, డిప్యూటీ తహసీల్దార్ రామచంద్రారావు, సర్పంచ్ కోటేశ్వరరెడ్డి, సర్వేయర్ రమణ ఉన్నారు.

నాటు సారా తయారీ స్థావరాలపై దాడులు

నందికొట్కూరు రూరల్, జనవరి 26 : బ్రాహ్మణకొట్కూరు పోలీసు స్టేషన్ పరిధిలోని కోళ్లబావాపురం, కోనేటమ్మ పల్లె అడవి ప్రాంతంలో నాటు సారా తయారీ స్థావరాలపై పోలీసులు దాడులు చేశారు. బ్రాహ్మణకొట్కూరు ఎస్సై నాగార్జున సిబ్బందితో కలిసి దాదాపుగా 13 డ్రమ్ములు, 10 కుండలు, 10 ప్లాస్టిక్ బిందెలలో వున్న తయారు చేస్తున్న నాటు సారా బెల్లం పూటలను ధ్వంసం చేశామన్నారు.

నల్లమలలోని కేజీ రోడ్డుపై ఆటో బోల్తా

- ఆరుగురికి తీవ్ర గాయాలు

ఆత్మకూరు, జనవరి 26: నల్లమల అటవీ ప్రాంతంలోని కర్నూలు-గుంటూరు జాతీయ రహదారిపై శుక్రవారం ఆటో బోల్తా పడిన సంఘటనలో ఆరుగురు మహిళలకు తీవ్ర గాయలయ్యాయి. మరికొంత మంది స్వల్పంగా గాయపడ్డారు. ఆత్మకూరు మండలం కురుకుంద గ్రామానికి చెందిన మహిళా కూలీలు కొద్ది రోజులుగా ప్రకాశం జిల్లాలోని దోర్నాల పరిసర గ్రామాల్లో ఎండుమిర్చి తెంచేందుకు కూలీకి వెళ్లివస్తున్నారు. శుక్రవారం సాయంత్రం పనులను ముగించుకుని సుమారు 15మంది కూలీలు ఆటోలో దోర్నాల నుంచి ఆత్మకూరుకు బయలుదేరారు. రామయ్యకుంట బేస్ క్యాంప్ సమీపంలో ఎదురుగా వస్తున్న కారును తప్పించబోయి ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కురుకుంద గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన నారాయణమ్మ, చెంచమ్మ, మహేశ్వరీ, దుర్గమ్మ, నాగరత్నమ్మలతో పాటు మరో మహిళకు తీవ్రంగా గాయపడ్డారు. మరికొంతమందికి స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను 108అంబులెన్స్‌లో ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

భూ యాజమాన్య హక్కుల చట్టాన్ని రద్దు చేయాలి

ఆత్మకూరు, జనవరి 26: భూ యాజమాన్య హక్కుల చట్టాన్ని రద్దు చేయాలని ఆత్మకూరు బార్ అసోషియేషన్ అధ్యక్షుడు కేశవరెడ్డి, కార్యదర్శి రవికుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక కోర్టు ఆవరణంలో భూయాజమాన్య హక్కుల చట్టం వల్ల కలిగే ఇబ్బందులపై న్యాయవాదులకు సమీక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఇప్పటివరకు భూ యాజమాన్య హక్కుల ధృవీకరణ పత్రాల్లో ఏదైనా అన్యాయం జరిగితే కోర్టులను ఆశ్రయించే అవకాశం ఉండేదని చెప్పారు. అయితే కొత్త తీసుకొచ్చిన భూయాజమాన్య చట్టం ద్వారా కోర్టులతో సంబంధం లేకుండా తహసీల్దార్, ఆర్డీవోలను టైటిలింగ్ ఆఫీసర్లుగా నియమించడం సరికాదని చెప్పారు. దీనివల్ల భూకబ్జాలు అధికమవ్వడంతో పాటు పేదలకు న్యాయం జరిగే ప్రసక్తే ఉండదని తెలిపారు. ఈచట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 8వ తేది వరకు న్యాయవాదులందరూ విధులను బహిష్కరించనున్నట్లు తీర్మానం చేశామని అన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవం

● ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో జాతీయ జెండా ఆవిష్కరణ


ఆళ్లగడ్డ కోర్టులో న్యాయదేవతకు నమస్కరిస్తున్న జూనియర్ సివిల్ న్యాయాధికారి ఈశ్వర్‌ప్రసాద్


బనగానపల్లె కోర్టు ఆవరణలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న జూనియర్ సివిల్ న్యాయాధికారి కిశోర్‌కుమార్


డోన్‌లో జనసేన పార్టీ కార్యాలయంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తున్న జనసేన నాయకులు


ఉయ్యాలవాడ తహసీల్దార్ కార్యాలయంలో..


చాగలమర్రి ప్రభుత్వ వైద్యశాలలో జెండా ఎగురవేస్తున్న వైద్యాధికారి


కోవెలకుంట్ల జూనియర్ కళాశాలలో విద్యార్థికి బహుమతి ప్రదానం


బేతంచెర్ల పోలీసు స్టేషన్ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న సీఐ ప్రీతం రెడ్డి


రుద్రవరం ఉన్నత పాఠశాలలో డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినులు

గణతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, కళాశాలలు, పాఠశాలల్లో, అలాగే వివిధ రాజకీయ పార్టీలు, పలు ప్రజా సంఘాల కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవం గురించి పలువురు వివరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, విన్యాసాలు అలరించాయి.

డోన్, జనవరి 26: డోన్ పట్టణంలోని టీడీపీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను పట్టణ టీడీపీ అధ్యక్షుడు సీఎం శ్రీనివాసులు, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసులు యాదవ్, ధర్మవరం గౌతమ్‌రెడ్డి, భరత్‌రెడ్డి ఆవిష్కరించారు. నాయకులు ఎస్ఎండీ రఫీక్, మిద్దెపల్లి గోవిందు, కృష్ణప్రసాద్, శంకర్, చక్రపాణి గౌడు, శ్రీరాములు, హుశేన్‌పీరా పాల్గొన్నారు.

డోన్(రూరల్): డోన్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి, డీఎస్పీ కార్యాలయం వద్ద డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, ఆర్డీవో కార్యాలయం వద్ద ఆర్డీవో వెంకటరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. డోన్ పట్టణంలోని ఆంజనేయస్వామి కొండపై మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. చిన్నమల్కాపురం గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. డోన్‌లోని కొత్తబస్టాండు వద్ద ఉన్న జనసేన పార్టీ నూతన కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. డోన్ జనసేన పార్టీ నాయకులు ఆలా మోహన్‌రెడ్డి, రాయల్ మల్లి, పరదేశి మహేష్ పాల్గొన్నారు.

బేతంచెర్ల: బేతంచెర్ల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నరేంద్రనాథ్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ నాగభూషణం రెడ్డి, బేతంచెర్ల పోలీస్‌స్టేషన్‌లో సీఐ ప్రీతం రెడ్డి, నగర పంచాయతీ కార్యాలయంలో చైర్మన్ చలంరెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రిలో డా.సాగరిక, విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఏడీ మధుసూదన్ రెడ్డి జెండాను ఆవిష్కరించారు.

ప్యాపిలి: టీడీపీ అధికారంలోకి వస్తే రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగలకు ఇళ్ల స్థలాలు అందిస్తామని టీడీపీ డోన్ ఇన్‌చార్జి ధర్మవరం సుబ్బారెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన రిపబ్లిక్‌డే వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆర్‌ఈ రాఘవేంద్ర, చిన్నసుంకయ్య, గండికోట రామసుబ్బయ్య, పి వెంకటేశ్వరరెడ్డి, రామ్మోహన్‌యాదవ్, నాగేంద్ర, సుదర్శన్, ప్రసాద్‌రెడ్డి, గండికోట పెద్దరామాంజినేయులు, ఏనుగమర్రి రాము తదితరులు పాల్గొన్నారు.

● ప్యాపిలిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో శుక్రవారం గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో తహసీల్దారు చంద్రశేఖర్‌వర్మ, ఎంపీడీవో ఫజుల్ రెహమాన్, ఆర్ఐ సుధాకర్‌రెడ్డి, వీఆర్వోలు పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ: ఆళ్లగడ్డ కోర్టులో జూనియర్ సివిల్ న్యాయాధికారి ఈశ్వర్ ప్రసాద్, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ వెంకటరామయ్య, ఏడీఏ కార్యాలయంలో ఏడీఏ రామ్మోహనరెడ్డి, ఎంఐ కార్యాలయంలో డీఈ గురుమూర్తి, కేసీ కార్యాలయంలో డీఈ దశరథరామిరెడ్డి, పీఆర్ కార్యాల యంలో డీఈ సుబ్బరాయుడు, పోస్టాఫీసులో పోస్టల్ ఇన్‌స్పెక్టర్ చంద్రమౌళీశ్వరరెడ్డి సీనియర్ జీడీఎస్ ఇస్మాయిల్‌చే జెండాను ఎగుర వేశారు.

దొర్నిపాడు: దొర్నిపాడు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంకట సుబ్బారెడ్డి, ఎంపీపీ అమర్‌నాథ్‌రెడ్డి, తహసీల్దార్ జయప్రసాద్, పోలీసు స్టేషన్‌లో ఏఎస్ఐ ప్రతాప్‌రెడ్డి, ప్రభుత్వ వైద్యశాలలో వైద్యుడు నాగేంద్ర, పశువైద్యశాలలో పశువైద్యాధికారి ధనుంజయుడు జెండాను ఎగురవేశారు.

ఉయ్యాలవాడ: ఉయ్యాలవాడ తహసీల్దారు కార్యాలయం వద్ద తహసీల్దారు రవికుమార్, పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ రామాంజనేయరెడ్డి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. ఉయ్యాలవాడ, మాయలూరు, హరివరం గ్రామ ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జెండాను ఎగురవేశారు. క్రీడల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. జడ్పీటీసీ షణ్ముమ్మ, ఎంఈవో2 ప్రతాప్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దారు తులసీక్రిష్ణ, ఆర్ఐ సత్తారు తదితరులు పాల్గొన్నారు.

రుద్రవరం: రుద్రవరం తహసీల్దరు కార్యాలయంలో తహసీల్దార్ రవీంద్ర ప్రసాద్, ఫారెస్టు రేంజ్ కార్యాలయంలో రేంజర్ శ్రీపతినాయుడు, పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ నిరంజన్‌రెడ్డి, మండల పరిషత్‌లో ఎంపీపీ బాలస్వామి జెండాను ఎగురవేశారు. రుద్రవరం ఉన్నత, ఆదర్శ పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో మధుసూదన్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దారు మహబూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

శిరివెళ్ల: మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయాలు, పాఠశాలల్లో గణతంత్ర వేడుకలను అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శిరివెళ్లలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కేవీ సుబ్రమణ్యం, ఎంపీపీ నాయక్ మహమ్మద్ వశీం జాతీయ జెండాను ఆవిష్కరించి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

చాగలమర్రి: చాగలమర్రి ప్రభుత్వ వైద్యశాలలో వైద్యులు ఇమ్రాన్, సుల్తాన, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుభద్రమ్మ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మహబూబ్‌దౌలా, ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈవో అనూరాధ, న్యామతుల్ల, పశువైద్య కేంద్రంలో ఏడీఏ వరప్రసాదు, పోలీసు స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్ గిరిబాబు, విద్యుత్ కార్యాలయంలో ఏఈ షాజహాన్ జెండాలను ఎగురవేశారు. బీసీ సంఘ కార్యాలయంలో ఆ సంఘ అధ్యక్షుడు లక్ష్మీనారాయణగౌడ్, గ్రంథాలయంలో రామచంద్రుడు, పంచాయతీ కార్యాలయంలో ఈవో నాగమణి జెండాను ఎగురవేశారు. బ్రిలియంట్ ఉన్నత పాఠశాలలో టీడీపీ రాష్ట్ర మైనార్టీసెల్ ఉపాధ్యక్షుడు అన్సర్‌బాషా జెండా ఎగురవేశారు.

బనగానపల్లె: బనగానపల్లె మెజిస్ట్రేట్ కోర్టు జూనియర్ సివిల్ న్యాయాధికారి కిశోర్‌కుమార్, గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, సర్పంచ్ ఈసారి ఎల్లమ్మ, ఈవో ఖలీల్‌బాషా, వార్డు సభ్యులు జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దారు కిశోర్‌కుమార్‌రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మానసవీణ, ఎంపీపీ లక్ష్మీదేవి, ఈవోఆర్‌డీ గురుప్రసాద్, సూపరింటెడెంట్ నాగరాజు జెండాను ఎగురవేశారు. పాతపాడు గ్రామంలో సర్పంచ్ మహేశ్వరరెడ్డి మిట్టపల్లెలో సర్పంచ్ తులసిరెడ్డి, సర్కిల్ కార్యాలయంలో సీఐ తిమ్మారెడ్డి, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రామిరెడ్డి, నందివర్గం పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ తిరుపాలు ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో స్వరూప, మార్కెట్ యార్డులో చైర్మన్ దీవెనమ్మ, వైస్ చైర్మన్ జనార్దన్‌రెడ్డి, కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి, ఆయుర్వేద ఆస్పత్రిలో డాక్టర్ మాధవరావుచౌదరి, బనగానపల్లె ప్రభుత్వ వైద్యశాలలో సూపరింటెండెంట్ డాక్టర్ సుజాత, టంగుటూరు వైద్యశాలలో డాక్టర్ శివశంకరుడు, సిబ్బంది, పశువైద్యశాలలో ఏడీ మారుతిసకారాం, సిబ్బంది, మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో వ్యవసాయాధికారి సుబ్బారెడ్డి, ఓబులేసు, సీడీపీవో కార్యాలయంలో సూపర్‌వైజర్లు సీడీపీవో ఉమామహేశ్వరమ్మ, సాలమ్మ జెండాను ఆవిష్కరించారు. ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో ఏఈ సాయికృష్ణ, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ శ్రీధర్ గుప్తా, మైనింగ్ కార్యాలయంలో ఏడీ రాజగోపాల్, మైనర్ ఇరిగేషన్ కార్యాలయంలో ఏఈ రఘురాం, జెండాను ఎగురవేశారు.

కోవెలకుంట్ల: మేజర్ గ్రామపంచాయతీలో ఉపసర్పంచ్ సూర్యనారాయణరెడ్డి, సీఐ కార్యాలయంలో సీఐ రామాంజులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. డిగ్రీ కళాశాలలో జెండాను ఎగురవేశారు. కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన వివేకానందుడి విగ్రహ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఉపసర్పంచ్ సూర్యనారాయణ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. విగ్రహ ఏర్పాటుకు దాత అధ్యాపకుడు ఐనాగేశ్వరరెడ్డి అందించిన విరాళంతో విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. కోవెల కుంట్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్‌లో వివిధ సబ్జెక్టులలో ఉత్తమ ప్రతిభ కనబరచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పెండేకంటి సుబ్రహ్మణ్యం, విజయలక్ష్మి దంపతులు విద్యార్థులకు నగదు బహుమతులు అందించారు.

అవుకు: అవుకు తహసీల్దారు కార్యాలయం వద్ద తహసీల్దారు ప్రసాద్ బాబు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేశ్వరరెడ్డి, పోలీస్‌స్టేషన్ వద్ద పోలీస్ సిబ్బంది, మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉపసర్పంచ్ రఘునాథరెడ్డి, వేములపాడు పంచాయతీ కార్యాలయవద్ద సర్పంచ్ సుబ్బలక్ష్మమ్మ, ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్ వినోద్‌కుమార్, యమున జెండాను ఎగురవేశారు.

సంజామల: తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు మల్లిఖార్జున్ రావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నాగకుమార్, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ కొండారెడ్డి, ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో హెచ్ఎం శ్రీనివాసులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ పద్మావతి, పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐ నాగరాజు జెండాను ఆవిష్కరించారు. సంజాల ఉన్నత పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు, బాలికలు చేసిన పిరమిడ్ విన్యాసం అలరించింది. కార్యక్రమాల్లో డీటీ అనిల్‌కుమార్, ఆర్ఐ వెంగళరెడ్డి సర్వేయర్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.


డోన్ టీడీపీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న నాయకులు


దొర్నిపాడులో..


ప్యాపిలిలో పాల్గొన్న ధర్మవరం సుబ్బారెడ్డి


శిరివెళ్ల ఎంపీడీవో కార్యాలయంలో..


సంజామలలో..


అవుకులో జెండాకు వందనం చేస్తున్న తహసీల్దారు

నగదు స్వాధీనం

చాగలమర్రి, జనవరి 26: చాగలమర్రి టోల్ ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టు తనిఖీలో రూ.6 లక్షలు నగదు పట్టుబడినట్లు ఎస్ఐ రమణయ్య శుక్రవారం తెలిపారు. కడప జిల్లా నుంచి నంద్యాలకు కారులో వెళ్తున్న సుధాకర్‌రెడ్డి వాహనాన్ని తనిఖీ చేయగా ఎలాంటి బిల్లులు లేకుండా రూ.6 లక్షలు తీసుకెళ్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. పూర్తి స్థాయిలో బిల్లులు చూపిస్తే నగదు ఇస్తామని చెప్పారు. రహదారుల వెంట నగదు తీసుకెళ్లే వాహనదారులు ఏదైనా బిల్లు లేకుండా నగదు తీసుకెళ్తే సీజ్ చేస్తామని తెలిపారు. తనిఖీలో పోలీసులు ఉన్నారు.

వెదుర్ల పట్టివేత

రుద్రవరం, జనవరి 26: చెలిమ ఫారెస్టు రేంజ్‌లోని పెద్దకంబలూరు సెక్షన్‌లో గురువారం రాత్రి నంద్యాల జిల్లా మొబైల్ పార్టీ డీఆర్వో నాగేంద్రనాయక్ గురువారం రాత్రి సమాచారం మేరకు దాడి చేశారు. ఈ దాడిలో వెదుర్లు, 9 సైకిళ్లు పట్టుబడినట్లు శుక్రవారం తెలిపారు. అడవిలో అక్రమంగా వెదురు నరికి సైకిళ్లపై రవాణా చేస్తుండగా సమాచారం అందడంతో దాడి చేసినట్లు తెలిపారు. పట్టుబడిన వెదురు సైకిళ్లను పెద్దకంబలూరులో ఉంచినట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదం.. కేసు నమోదు

సంజామల, జనవరి 26: సంజామల నుంచి ఇల్లూరుకొత్తపేటకు వెళ్తున్న ఆటో, ఎదురుగా వస్తున్న మరో ఆటో ఢీకొనడంతో వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. ఈనెల 23న కొత్తపేటకు చెందిన తాపీ మేస్త్రీలు పనులు ముగించుకొని తిరిగి ఇల్లూరు కొత్తపేటకు వెళ్తుండగా వాటర్ క్యాన్‌లతో వస్తున్న ఆటో ఢీ కొనడంతో ఆటోలో కూర్చున్న ఇమాంసా కుడి కాలుకు తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం కర్నూలు వైద్యశాలలో చేర్పించగా మోకాలు వరకు డాక్టర్లు కాలు తొలగించారని బాధితుడి భార్య ముబినాబేగం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఏఎస్ఐ నాగరాజు శుక్రవారం కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చెక్కు అందజేత

బేతంచెర్ల, జనవరి 26: నగర పంచాయతీ కార్యాలయంలో వాటర్‌మన్‌గా విధులు నిర్వహిస్తూ మృతి చెందిన దేవదాసు కుటుంబానికి రూ.2 లక్షల చెక్కును చైర్మన్ చలంరెడ్డి, కమిషనర్ రమేష్‌బాబు, వార్డు కౌన్సిలర్లు అందజేవారు. ఆయన భార్య సంతోషమ్మకు అందజేశారు. అలాగే పారిశుధ్య కార్మికుల్లో ఉత్తమ సేవలంఇంచిన బాలతిమ్మయ్య, బాలమద్దమ్మ, నాగరాజు అనే కార్మికులకు వైస్ చైర్మన్ నాగ వెంకటేశ్వర్లు, కోఆప్షన్ సభ్యులు ఎల్లయ్య, వార్డు కౌన్సిలర్లు అల్తాఫ్ మెమెంటోలు అందజేశారు.

గాంధీ విగ్రహం ఆవిష్కరణ

బనగానపల్లె, జనవరి 26: బనగానపల్లె కొత్తబస్టాండ్ సమీపంలో శుక్రవారం డివైడర్ వద్ద ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీజీ విగ్రహాన్ని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆవిష్కరించారు. చిత్తలూరు ప్రసాద్ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గాంధీజీ విగ్రహాన్ని సొంత నిధులతో ఏర్పాటు చేశారు. సీఐ తిమ్మారెడ్డి, యాగంటి ఆలయ చైర్మన్ తోటబుచ్చిరెడ్డి, డాక్టర్ రవికుమార్, శ్రీరామ వెంకటసుబ్రమణ్యం, గుండారవికుమార్, నూకల పెద్ద వెంకటసుబ్బయ్య, విజయకుమార్, డాక్టర్ మహమ్మద్ హుస్సేన్, అబ్బుల్‌ఫైజ్, జక్కానాగరాజు, నల్లగట్ల వెంకటేశ్వర్లు, పైపుల రామచంద్రారెడ్డి, చక్రపాణి, సొసైటీ చైర్మన్ నీలి శ్రీనివాసులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

● మాజీ మంత్రి భూమా అఖిలప్రియ


టీడీపీ మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరిస్తున్న అఖిలప్రియ

ఉయ్యాలవాడ, జనవరి 26: టీడీపీ అధినేత చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. సర్వాయిపల్లె గ్రామంలో శుక్రవారం 'బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. టీడీపీ మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. టీడీపీ మండల అధ్యక్షుడు బోరెడ్డి శేఖర్‌రెడ్డి, నాయకులు మారంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి యామా మౌళీశ్వరరెడ్డి, ఆవుల శ్రీకాంత్‌రెడ్డి, గోపిరెడ్డి హరిప్రసాద్‌రెడ్డి, బోరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, చిట్టెపు రాజగోపాల్‌రెడ్డి, మాయలూరు నారాయణరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, అర్జిగారి నరసింహుడు, ఆకుల వెంకటసుబ్బయ్య, ఆవుల మద్దిలేటి, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ: ముఖ్యమంత్రి జగన్‌కు ఓటమి భయం పట్టుకుందని మాజీ మంత్రి అఖిలప్రియ అన్నారు. ఆళ్లగడ్డలోని ఆమె స్వగృహంలో శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. తాను సీఎం పదవి నుంచి దిగిపోయినా సంతోషమే అనడం వెనుకా భారీ కారణం ఉందని, ఐదేళ్లుగా ప్రజల్ని, ప్రజా వనరుల్ని దోచుకొని దాదాపు రూ.4 లక్షల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. ఆ డబ్బు సర్దుకోవడానికి ఎక్కడికక్కడే సెటిల్ చేసుకోవడానికేనన్న విషయం ప్రజలకు తెలుసన్నారు. మరోవైపు ఇప్పటికే దాదాపు రూ.10లక్షల కోట్లు అప్పు చేసి, ఈరోజుకి అప్పు పుట్టకుంటే జీతాలిచ్చే పరిస్థితి కూడా లేని స్థితికి రాష్ట్రాన్ని దిగజార్చారని అన్నారు.

సీఎం జగన్‌కు ఓటమి భయం: సుబ్బారెడ్డి

డోన్, జనవరి 26: ప్రజా తిరుగుబాటుతోనే సీఎం జగన్ ఓటమిని అంగీకరించి దిగిపోతానని ఒప్పుకున్నారని టీడీపీ డోన్ ఇన్‌చార్జి ధర్మవరం సుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల పాలనలో సీఎం జగన్ ప్రజలను, రాష్ట్ర సంపదను దోచుకుని రూ.4 లక్షల కోట్లు దాచుకున్నారని ఆరోపించారు. రాష్ట్ర అప్పు రూ.10లక్షల కోట్లు దాటినా ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితికి దిగజార్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు.

'టీడీపీతోనే ప్రజా సంక్షేమం'

చాగలమర్రి, జనవరి 26: టీడీపీతోనే ప్రజా సంక్షేమం సాధ్యమని టీడీపీ గ్రామ కన్వీనర్ గోపాల్ అన్నారు. శుక్రవారం మండలంలోని డి.వనిపెంటలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. టీడీపీ కరపత్రాలను పంపిణీ చేశారు. బాబు నాయుడు, నరసింహ, పాములేటి, సుబ్బారెడ్డి, కిట్టయ్య, రామసుబ్బమ్మ, మహిళలు పాల్గొన్నారు.

బీసీలను నట్టేట ముంచిన సీఎం

● మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి


అభివాదం తెలుపుతున్న నాయకులు

బనగానపల్లె, జనవరి 26: సీఎం జగన్ తన పాలనలో బీసీలను నట్టేట ముంచారని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం బనగానపల్లె టీడీపీ కార్యాలయం సమీపంలోని గుర్రెడ్డి కాంప్లెక్స్ ఆవరణంలో బీసీ జయహో కార్యక్రమం బీసీ జనార్దన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ బీసీలకు గుర్తింపునిచ్చిన పార్టీ తెలుగుదేశం అని అన్నారు. అందుకే బీసీ అయిన కోడినాగరాజుయాదవ్‌కు మార్కెట్‌యార్డు చైర్మన్ ఇచ్చామన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎంతో మంది బీసీలు హత్యకు గురయ్యారని ఆరోపించారు. బీసీలకు కార్పోరేషన్ రుణాలు, రాజకీయ పదవులు, ఆదరణ కింద పనిముట్లు ఇచ్చిన ఘనత టీడీపీదే అన్నారు. నాడు తాము ఇచ్చిన ఆదరణ పథకం పనిముట్లు వైసీపీ ప్రభుత్వం పంచకపోవడంతో చాలా చోట్ల పంపిణీ చేయక తుప్పుపట్టి పోతున్నాయన్నారు. టీడీపీ హాయంలో చట్టసభల్లో పోటీ చేసేందుకు బీసీలకు 34శాతం రిజర్వేషన్ కల్పించారన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ, గోవిందనాయుడు, ఉప్పర సురేశ్, బెస్త అరుణ్‌కుమార్, టీడీపీ బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు నడిపి భూషన్న, బోయ రామకృష్ణ, బాలనాయుడు, కాశీంబాషా, జనసేన పార్టీ బనగానపల్లె ఇన్‌చార్జి భాస్కర్ తదితరులు మాట్లాడారు. టంగుటూరు శ్రీనయ్య, వెంగన్న, పలుకూరు శంకర్, కాశీంభాష, పర్లమహానంది, మద్దిలేటి, తిరుమలయ్య, బసప్ప, వెంకటాపురం రామకృష్ణ, యాగంటిపల్లె దస్తగిరి, మాజీ సర్పంచ్ మద్దిలేటి, మీరాపురం బసప్ప, రామశేఖర్‌యాదవ్, రమణ, ఆవుల నారాయణ, వెంకటయ్య, చల్లా మద్దిలేటి, డాక్టర్ మల్లికార్జున, పాల్గొన్నారు.

ఏఎస్ఐ బాధ్యతల స్వీకరణ

చాగలమర్రి, జనవరి 26: చాగలమర్రి పోలీసు స్టేషన్ ఏఎస్ఐగా షేక్ అబ్దుల్‌నబీ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. షేక్ అబ్దుల్‌నబీ నంద్యాల జిల్లా కేంద్రంలో వీఆర్‌లో ఉన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు బదిలీపై చాగలమర్రి ఏఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు శాంతియుతంగా జీవనం సాగించాలని, ఘర్షణలకు తావ్విరాదని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే పోలీసు చర్యలు తప్పవని అన్నారు.


ఏఎస్ఐగా బాధ్యతలు స్వీకరిస్తున్న షేక్ అబ్దుల్ నబీ

నేడు డోన్‌కు హైకోర్టు న్యాయమూర్తుల రాక

డోన్, జనవరి 26: రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సురేష్ రెడ్డి, జస్టిస్ శ్రీనివాసరెడ్డి శనివారం డోన్ పట్టణానికి వస్తున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రేగటి రాజశేఖర్ రెడ్డి శుక్రవారం తెలిపారు. పట్టణంలోని కోర్టు ఆవరణలో నిర్మించే కోర్టు కాంప్లెక్స్‌ను హైకోర్టు న్యాయమూర్తులు శంకుస్థాపన చేస్తారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా న్యాయాధికారులతో పాటు న్యాయవాదులు పాల్గొంటారని తెలిపారు.

పెద్దమ్మ ఆలయానికి విరాళం

బనగానపల్లె, జనవరి 26: మండలంలోని టంగుటూరు పెద్దమ్మ ఆలయానికి శుక్రవారం భక్తులు రూ.50వేలు విరాళం ఆలయ కమిటీ చైర్మన్ రామగంగిరెడ్డికి, ఆలయకమిటీ సభ్యులకు అందించారు. గోస్పాడు మండలం తేళ్లపూరికి చెందిన ప్రస్తుతం హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న శ్రీవెంకటేశ్వరమ్మ కుమారులు శ్రీధర్‌రెడ్డి, కృష్ణవేణి దంపతులు, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీమతి బిందుమతి దంపతులు నగదును ఆలయ కమిటీకి అందించారు.

ముస్లింల సంక్షేమానికి కృషి: మంత్రి


డోన్‌లో మాట్లాడుతున్న మంత్రి బుగ్గన

డోన్, జనవరి 26: ముస్లిం మైనార్టీల సంక్షేమానికి వైసీపీ ప్రభుత్వం కృషి చేస్తోందని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు. పట్టణంలో ఆధునికీకరించిన షాదీఖానాను శుక్రవారం రాత్రి మంత్రి బుగ్గన ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ పేదరిక నిర్మూలనకు వైసీపీ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, వైస్ చైర్మన్ జాకీర్ హుశేన్, అన్వర్ బాషా, ముర్తుజావలి, దస్తగిరి పాల్గొన్నారు.

అంబులెన్సు ప్రారంభం


జెండా ఊపి అంబులెన్సును ప్రారంభిస్తున్న ఎస్ఐ

బేతంచెర్ల, జనవరి 26: దివ్యానిషా సోషల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబులెన్సును బేతంచెర్ల ఎస్ఐ శివశంకర్ నాయక్ ప్రభుత్వ వైద్యులు డా.చరణ్‌రాజ్, డా.చంద్రవంశీకృష్ణలు జెండా ఊపి ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం ప్రారంభించారు. సోషల్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు అయ్యన్న, కార్యదర్శి రామకృష్ణ, సభ్యులు మాధవ్, సురేష్ మాదన్న, మహేష్, సుబ్బరాయుడు, హెడ్‌కానిస్టేబుల్ డీటీ నాయక్, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.